

ప్రశాంతంగా ముగిసిన తుది విడత ఎన్నికల పోలింగ్ పర్వం.. ..

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్..

2లో






# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు










# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు



## గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, డిసెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లాలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తవ్వడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారం అభినందనీయమని తెలిపారు. అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలనువిజయవంతంగా పూర్తిచేయడంలో అందరి సహకారం కీలకమైందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన తుది విడత ఎన్నికల పోలింగ్ పర్వం.. 87.43 % పోలింగ్ నమోదు..

**కౌంటింగ్ ప్రక్రియా పూర్తయ్యేవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.. విజయోత్సవ ర్యాలీలకు అనుమతిలేదు**

**సంగారెడ్డి, డిసెంబర్ 17 ప్రజా జ్యోతిని ప్రతినిధి :-** మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, పోలింగ్ 87.43 % గా నమోదు అయినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ఆయా గ్రామాలలో కౌంటింగ్ ప్రక్రియా సరళంగా కొనసాగుతుందని, కౌంటింగ్ ప్రక్రియా పూర్తయ్యే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విజయోత్సవ ర్యాలీలకు, డీజే లకు అనుమతి లేదని, ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.





## పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన

### కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు

**సంగారెడ్డి, డిసెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

నిజాంపేట్ మండల కేంద్రంతో పాటు ర్యాల మడుగు గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, పోలింగ్ బూత్‌లలో చేపట్టిన ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ విధానం, ఓటర్లకు అందుతున్న సౌకర్యాలు, ముఖ్యంగా వికలాంగులు మరియు వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపా యాలను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచనలు చేశారు.

అనంతరం కల్హేర్ మండలం రాపర్తి గ్రామంలోని కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, తదితరాలను పరిశీలించి తగిన మార్గదర్శకాలు ఇచ్చారు.

ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి నిజాంపేట్, బాచిపల్లి, మీర్‌ఖాన్‌పేట్, రాపర్తి, కడ్పల్, సిర్గాపూర్, చాప్ట(కె), ఆకుల లింగపురం గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వాసర్, కంగ్టి, కల్హేర్, కడ్పల్ గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలలో పరిస్థితులు, ఉప సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన వివిధ ఫారాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

జిల్లాలో మూడు విడతల లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని,ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని కలెక్టర్ తెలిపారు.

# సర్పంచ్ గా గెలిచి.. హామీల అమలు దిశగా అడుగులు

## సొంత నిధులతో హామీల అమలుకై ప్రత్యేక కార్యచరణ

అందోలు, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి):
ఈ నెల 14న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పై 70 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సునీత మహిపాల్ తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తున్నారు. బుధవారం గ్రామానికి సీసీ కెమెరాల టెక్నీషియన్ ను పిలిచి, కెమెరాలు గ్రామంలో ఎక్కడెక్కడ బిగించాలో చూపించారు. కావలసిన సామాగ్రి, అందుకు అయ్యే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి కెమెరాలు బిగింపు విషయమై సునీత మహిపాల్ కుమారుడు అందోల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. సునీత మహిపాల్ సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల అమలుకై ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం తో పాటు భద్రత మా బాధ్యతగా భావించి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సీసీ కెమెరాల హామీని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఇందుకోసం సీసీ కెమెరాల టెక్నీషియన్ ను బుధవారం గ్రామానికి పిలిపించి ఎస్టిమేషన్ వేయించామన్నారు. గ్రామంలోని ప్రధాన చౌరస్తాలు కవర్ చేసే విధంగా త్వరలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో 12 సిపి ప్లస్ ఐపి కెమెరాలు బిగిస్తామని, దానిని భవిష్యత్తులో 32 కెమెరాలకు పెంచుకునే సామర్థ్యం గల 32 చానల్ ఎన్విఆర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం సుమారు 1,50,000 రూపాయల సొంత నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. సర్పంచ్ గా గెలిచిన వెంటనే సునిత మహిపాల్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తుండడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## ఓటు విలువ తెలుసుకో నీ భవిష్యత్తు నీవే మార్చుకో గుఱ్ఱపు మచ్చేందర్

డిసెంబర్ 17 ప్రజా జ్యోతి నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ మార్డి గ్రామానికి చెందిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా తన సొంత గ్రామంలో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాట్లాడుతూ..ఓటు విలువ తెలుసుకో నీ భవిష్యత్తు నీవే మార్చుకో వలన్నారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజలందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, పి ప్రావిణ్య.

### అడిషనల్ కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు

**కల్హే ర్ /సంగారెడ్డి,17. డిసెంబర్ ప్రజా జ్యోతి** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.
కల్హే ర్ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్. పోలింగ్ నిర్వహణ భద్రత పోలీసు వ్యవస్థ పై అధికారులతో చర్చించారు. ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ నిర్వహణ ఉండాలని సమన్వయంతో సహజ సహాయ సహకారాలు అందించుకొని పోలింగ్ శాతం పెరిగేటట్టు చూడాలి నిజాంపేట్ మండల కేంద్రంతో పాటు ర్యాలమడుగు గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, పోలింగ్ బూత్‌లలో చేపట్టిన ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ విధానం, ఓటర్లకు అందుతున్న సౌకర్యాలు, ముఖ్యంగా వికలాంగులు మరియు వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచనలు చేశారు.అనంతరం కల్హేర్ మండలం రాపర్తి గ్రామంలోని కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, తదితరాలను పరిశీలించి తగిన మార్గదర్శకాలు ఇచ్చారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి నిజాంపేట్, బాచిపల్లి, మీర్ఖాన్‌పేట్, రాపర్తి, కడ్పల్, సిర్గాపూర్, చాప్ట(కె), ఆకుల లింగపురం గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వాసర్, కంగ్టి, కల్హేర్, కడ్పల్ గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.

# గ్రామ పంచాయతీ పోరులో గెలిచిన అభ్యర్థులు వీరే

**కల్హే ర్. 17. డిసెంబర్ ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండల కేంద్రంలోని 16. గ్రామ పంచాయతీల లలో. 1. ఏకీగ్రీవం . ఇంద్రానగర్ మరక ఉప్పరి సంగయ్య. బి. ఆర్. ఎస్. బలపరిచిన అభ్యర్థి. రాపర్తి ఇండిపెండెంట్ అభ్యర్థి జైపాల్. అలీ ఖాన్ పల్లి. గూగులోతు రోజా.. మీర?ంపేట్. దొబ్బతి శంకరమ్మ... పోమ్య నాయక్ తండ లక్ష్మీబాయి. మహదేవ్ పల్లి లక్ష్మి పోచయ్య.. కృష్ణాపూర్ మల్లొడ్డి తుకారాం శశికళ... ఖానాపూర్ హరినాయక్. బిబిపేట్ బండారి సంతోషమ్మ. ఫతేపూర్ ఎన్ నవీన్.. మాసాన్పల్లి కుర్మా సాయిలు... జమ్లా నాయక్ తండ గోవింద్.. కల్హే ర్. లో. కోడి గంగారం. మార్థి. ఎన్నం విజయలక్ష్మి. అభ్యర్థులు ఘన విజయం సాధించారు తమ విజయం పట్ల ప్రతి ఓటర్ అభ్యర్థికి హృదయపూర్వక ధన్యవాదములు తెలపడం జరిగింది









# గ్రామ పంచాయితీ మూడవ విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కున్న 1,97,134 మంది ఓటర్లు






## మొత్తం పోలింగ్ శాతం 87.43 %.

**కల్హే ర్/సంగారెడ్డి, 17. డిసెంబర్ ప్రజా జ్యోతి** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొత్తం 87.43 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మూడవ విడతగా కల్హేర్ , కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణ్ ఖేడ్ ,నిజాంపేట్, న్యాల్కల్, సిర్గపూర్ మండలాలలో బుధవారం పోలింగ్ జరిగింది. ఈ ఎనిమిది మండలాల్లో కలిపి మొత్తం 2,25,483 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1,97,134 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 87.43 శాతం పోలింగ్ నమోదైంది.

**మండలాల వారీగా పోలింగ్ వివరాలు :**

కల్హేర్ మండలం ,మొత్తం ఓటర్లు:16,823 ఓటేసిన వారు. 14,814 పోలింగ్ శాతం:88.06. %

కంగ్టి మండలం:
మొత్తం ఓటర్లు:34,992
ఓటేసిన వారు: 30,153
పోలింగ్ శాతం:86.17 %

మనూర్ మండలం:
మొత్తం ఓటర్లు:25,038
ఓటేసిన వారు: 22,372
పోలింగ్ శాతం:89.35 %

నాగల్ గిద్ద మండలం:
మొత్తం ఓటర్లు:23,924
ఓటేసిన వారు: 21,012
పోలింగ్ శాతం:87.83 %

నారాయణ్ ఖేడ్ మండలం,
మొత్తం ఓటర్లు:39,503
ఓటేసిన వారు. 34,591
పోలింగ్ శాతం:87.57 %

నిజాంపేట్ మండలం,
మొత్తం ఓటర్లు:16,181
ఓటేసిన వారు:14,388
పోలింగ్ శాతం:88.92 %

న్యాల్కల్ మండలం.
మొత్తం ఓటర్లు:47,040
ఓటేసిన వారు:40,452
పోలింగ్ శాతం:85.99 %

సిర్గాపూర్ మండలం.
మొత్తం ఓటర్లు:21,982
ఓటేసిన వారు:19,352
పోలింగ్ శాతం:88.04 %

# మహాత్మా గాంధీ.. నెహ్రూ..రాహుల్ గాంధీ కుటుంబం చరిత్ర లేకుండా చేయండి అని మోడీకి అధికారం ఇచ్చారా..? ప్రజల పరిపాలన చేయమని అధికారం ఇచ్చారా..? ఢిల్లీ బీజేపీ దీనికి సమాధానం చెప్పాలి జగ్గారెడ్డి




మొన్నటి వరకు జవహర్ లాల్ నెహ్రూ.. ఇప్పుడు మహాత్మా గాంధీలను దేశ చరిత్రలో లేకుండా చేసే కుట్ర చేస్తుంది బీజేపీ నాయకత్వం మహాత్మా గాంధీ 1930 లో దేశ ప్రజల కోసం సత్యాగ్రహం చేశారు.. నెహ్రూ 12 ఏండ్లు జైలు జీవితం అనుభవించారు

ఇందిరాగాంధీ ఆరేళ్లు ప్రజల కోసం జైలుకు వెళ్లారు మోదీ .. అమిత్ షా లు అప్పుడు పుట్టనే లేదు.. కానీ వాళ్ళను టార్గెట్ చేస్తున్నారు మోడీదేశ ప్రజలు గమనించాలి 1930 లో మహాత్మా గాంధీ సీతా రాముల ఆదర్శాలు దేశ ప్రజలకు చెప్పారు . అప్పటి ఆదర్శాలు వాళ్ళవిఇవాళ సీతారాముల దేవుడి పేరుతో మూడు సార్లు ప్రధాని అయ్యాడు మోదీఇది వీళ్ళ రాజకీయం దేశ ప్రజలు ఇది గమనించాలి ఉప్పు సత్యాగ్రహం లో సీతా రాముల పేరుతో ప్రజల్ని ఏకం చేశారు మహాత్మా గాంధీ ఇప్పుడు బీజేపీ నేతలు రాముడి పేరు చెప్పి రాజకీయం చేస్తున్నారు 8 కోట్ల మందికి ఉపాధి పొందుతున్న పథకం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సోనియా గాంధీ.. తెచ్చిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించారు మోదీ ఇది కూడా ప్రజలు గ్రహించాలి . మహాత్మా గాంధీ..నెహ్రూ ..రాహుల్ గాంధీ కుటుంబ చరిత్ర చెప్పేందుకు సంగారెడ్డి నియోజక వర్గం లక్ష మంది ప్రజలతో సభ ప్రపంచం అంతా మహాత్మా గాంధీ అడుగు జాడల్లో నడుస్తుంటే.. బీజేపీ పార్టీ మాత్రం మహాత్మా గాంధీ చరిత్ర అణగదొక్కాలని చూస్తుంది రాహుల్ గాంధీనీ దేశ ప్రజలు వచ్చే ఎన్నికల్లో300 ఎంపీ సీట్లతో ప్రధాని నీ చేస్తారు

అప్పుడు అదానీ.. అంబానీ.. సీబీఐ.. ఈడి..లు మీ ముఖం ఎక్కడపెట్టుకుంటారు జగ్గారెడ్డి . పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై చర్చించే పరిస్థితే లేదు.. మోదీ పాలన లో ప్రజల అవసరాలు.. రైతులు..మహిళా..యువత ఉద్యోగాలపై చర్చ లేదు. స్వాతంత్రం కోసం ఆస్తి...ప్రాణాలు దారాదత్తం చేసిన నెహ్రూ ను టార్గెట్ చేసి పని చేస్తుంది బీజేపీ . వందేమాతరం పై చర్చ లో ప్రియాంక గాంధీ ధీటుగా సమాధానం చెప్పింది

నెహ్రూ ఐపోయింది... ఇప్పుడు మహాత్మా గాంధీ వరకు వచ్చారు మహాత్మా గాంధీ ఉన్నప్పుడు పుట్టని వాళ్ళు ఆయన మీద.. నెహ్రూ మీద మాట్లాడుతున్నారు. దేశ ప్రజలు ఆలోచన చేయండి . 1930 లో నే ఉప్పు సత్యాగ్రహం చేసిన గాంధీ గురించి.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పుట్టిన మోడీ..అమిత్ షా లు మాట్లాడుతున్నారు మోదీ..అమిత్ షా లు నెహ్రు..గాంధీ నీ టార్గెట్ చేస్తూ రాజకీయాల్లో విల్లా పేర్లు వినపడకుండా చేయాలని చూస్తున్నారు

**ఇంత నీచమైన ఆలోచన**

ఇదిమూడు సార్లు ప్రజలు సేవ చేస్తారు అని ఓట్లేస్తే.. మోడీ అమిత్ షా.. నెహ్రూ..గాంధీ లను టార్గెట్ చేస్తున్నారు. ఇందుకా మీకు అధికారం ఇచ్చింది 12 ఏండ్లు జైలు జీవితం గడిపిన వ్యక్తి నెహ్రూ మీ లెక్క వాళ్ళు క్రిమినల్స్ కాదు ఒక్క రోజు జైల్లో ఉండాలి అంటేనే కాళు ృ..చేతులు వణుకుతాయి ఇంత స్వేచ్ఛగా మూడు సార్లు మోడీ ప్రధాని అయ్యావు అంటే.. గాంధీ కుటుంబం..అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే .వాళ్ళు తెచ్చిన చట్టాలు..న్యాయ వ్యవస్థ తోనే దేశాన్ని ఏలుతున్నావు 1930 లోనే గాంధీ..రఘుపతి రాఘవ రాజారాం..పతిత పావన సీతారాం అని సత్యగ్రహం మొదలు పెట్టారు. గాంధీ రాముడి గురించి చెప్పిన నాడు.. మోడీ..అమిత్ షా పుట్టలేదు బీజేపీ ఎక్కడిది..స్వతంత్ర ఉద్యమంలో వాళ్ళ పాత్ర లేదు

**సంగారెడ్డి, డిసెంబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

. నెహ్రూ..గాంధీ లను టార్గెట్ చేయండి అని అధికారం ఇచ్చారా మోడీ నీకు అని టీజీఎస్ పిసిసి వాకింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన కార్యక్రమంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజలను ఏకం చేయడానికి గాంధీ రాముడి పేరు వాడారు కానీ

బీజేపీ దేశ ప్రజల్ని విభజించడం కోసం రాముడి పేరు వాడుతున్నారని విమర్శించారు.
రాముడి పేరుతో మూడో సారి అధికారంలోకి వచ్చారు మోదీ
15 లక్షలు పేదల అకౌంట్ లో వేస్తా అన్నారు.. వేశాడా అని ఆయన ప్రశ్నించారు. దీని మీద పార్లమెంట్ లో చర్చ పెట్టాడా అని అన్నారు.
మహాత్మా గాంధీ ఐడియాలజీ మీదనే ప్రపంచం అంత నడుస్తుందని,
బీజేపీ..తీంం మాత్రం గాంధీ పేరు లేకుండా చేస్తున్నారని విమర్శించారు.
బీజేపీ .. ఐడియాలజీ ఏంటి అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

**రాహుల్ గాంధీ.. నెహ్రూ..గాంధీ కుటుంబాలను టార్గెట్ చేయడమేనా..?**

33 కోట్ల కుటుంబాలు 8 కోట్ల కుటుంబాలు ఉపాధి హామీతో ఉపాధి పొందుతున్నారుగాంధీ పేరు కూడా వినలేకపోతున్నారా ఆయన ప్రశ్నించారు.బీజేపీ నాయకులకు ఈర్ష్యగాంధీ కుటుంబం అన్నా.. గాంధీ అన్నా అసూయడిజిటల్ మణి కూడా గాంధీ నీ లేకుండా చూస్తే ఆలోచన సంగారెడ్డి లో త్వరలో సభ నెహ్రూ..గాంధీ లపై మోదీ కుట్ర పై నిరసనగా సభ పెడతా లక్ష మందితో సభ.. తేదీ త్వరలో ప్రకటిస్తా అన్నారు